

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 10 మార్చి 2025 పేజీలు 9


### వనస్థలిపురం ఫేజ్ – 2 బి.కె.ఎస్ గ్రౌండ్‌ను

# ఆటస్థలంగా తీర్చి దిద్దుతా

- గ్రౌండ్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చూస్తాం
- అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తున్నాం –పార్కులు చేశాం – ప్లే గ్రౌండ్‌లు అభివృద్ధి చేస్తాం
- అవగాహన లేని వారు అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయడం తగదు
- వనస్థలిపురం ఫేజ్ – 2 గ్రౌండ్ సందర్శనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఫేజ్ – 2 లోని గ్రౌండ్ ను కాలనీలో కొంత మంది పార్క్ కావాలని, మరి కొందరు ప్లే గ్రౌండ్ కావాలని కోరుతున్న నేపథ్యంలో ఆదివారం ఎల్బీనగర్ నియోకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గ్రౌండ్‌లో కాలనీ వాసులు, యుతతతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కొంత మంది కాలనీ వాసులు పార్క్ గా అభివృద్ధి చేయాలని కోరగా, యువత ప్లే గ్రౌండ్ నిర్మించాలని కోరారు. గ్రౌండ్‌లో రాత్రి పూజ యువకులు మధ్యం తాగుతూ నానా మంగామా చేస్తున్నారని, ఎక్కడెక్కడ నుంచో వచ్చి ఇక్కడ క్రికెట్ ఆడుతూ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. పండుగలు, బర్త్‌డేల పేరుతో డి.జెలు పెట్టి శబ్ధ కాలుష్యం చేస్తున్నారని అందుకోసం దీనిని పార్క్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. యువత కు ప్లే గ్రౌండ్‌లు లేవని ఆటస్థలంగా తీర్చి దిద్దాలని యువకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రౌండ్ సమీపంలో దాదాపు 50 అడుగుల దూరంలో జయశంకర్ పార్క్, వంద అడుగుల దూరంలో పోలీస్‌స్టేషన్ వెనుక పార్క్, 150 అడుగుల దూరంలో రైతు బజార్ దగ్గర అతి పెద్ద పార్క్ లు ఉన్నాయని, గతంలోనే దూర దృష్టితో ఆలోచించి 8 సంవత్సరాలనుంచి 80 సంవత్సరాల వయస్సు గల వారందరు ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలని నియోజకవర్గం పరిదిలో అనేక పార్కులు చేయించడం జరిగిందని అవినేడు చాలా మందికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. నేటి యువత ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్స్ ఎక్కడ లేని కారణంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మిగతా 2లో

#### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## విగ్రహ ఆవిష్కరణ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లో కౌండిన్య మహాముని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న అణచివేత, దురాగతాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన బలహీనవర్గాల మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అంతకముందు స్థానికంగా గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ముఖ్య అతిథులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ అభినవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, ములుగు మాజీ ఎంపీపీ అంజన్ గౌడ్, సీఐ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వారాల వినోద్, వెంకటయ్య, తారా సింగ్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, రాజ్ కుమార్, డివిజన్ గౌడ సంఘం ప్రెసిడెంట్ కొత్త గౌడ సతీష్ కుమార్, కౌండిన్య మహాముని గౌడ సంఘం అధ్యక్షులు ఎంఎస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జిత్తుల బాలక్రిష్ణ గౌడ్, కోశాధికారి సూరగాని వెంకట్ సుబ్బారావు గౌడ్, సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ప్రతిజ్ఞా దివస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో.. హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞా దివస్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల నుండి ఉద్యమకారులు హాజరై ప్రతిజ్ఞ దివస్ లో ప్రతిజ్ఞ చేశారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కోరారు.

1. ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ వేసి ఉద్యమకారులను అధికారికంగా గుర్తిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని.

2. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి కేటాయిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. 3. ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం మరియు పెన్షన్ హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వీరస్వామి, కొండ స్వామి, ఐలయ్య యాదవ్, జ్యోతి రెడ్డి తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి మల్లూరి అనిల్ నూనె రాజేశ్వర్

గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు దయానంద్, ఇందర్ కుమార్, ఆర్కే భూపాల్, జగన్ యాదవ్, పోచయ్య, ప్రభాకర్ రావు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు రజినీకాంత్ ,కొంతం యాదిరెడ్డి, శ్యామల జోగు అంజయ్య ,శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు...

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీ లో జరిగిన మాతృశ్రీనగర్ కాలనీలో ఆదివారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్–8 ను టాస్ వేసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. అనంతరం ఆయన క్రికెట్ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్ బంగారు మైసమ్మను దర్శించుకున్న పలువురు నాయకులు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలు బౌరంపేట్ బంగారు మైసమ్మ వారి ఆలయాన్ని దర్శించుకుని, అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌరంపేట్ బంగారు మైసమ్మ వారి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు,12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణమరాజు,14 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి శ్రీనివాసరావు,22వ డివిజన్ అధ్యక్షుడు వరగాని వాసు, వంశీ,సత్య ప్రసాద్, మౌలేశ్వరరావు,వర్మ రాజు, అల్లాడి మహేష్, బాలకృష్ణ, పితాని శ్రీనివాసరావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు. కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి సేవలో కొలన్ శ్రీనివాస్ రెడ్డి అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృప కటాక్షలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు,సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఫేజ్ – 2 బి.కె.ఎస్ గ్రౌండ్‌ను

# ఆటస్థలంగా తీర్చి దిద్దుతా

**మొదటిపేజీ తరువాయి...** అందులో భాగంగానే వనస్థలిపురం ఫేజ్ – 2 నందు ప్లే గ్రౌండ్ నిర్మిద్దాం అన్నారు. కొంత మంది వారి రాజకీయ మనుగడ కోసం కాలనీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలు గమనించాలని, యువత కోసం ఎట్టి పరిస్థితుల్లో ప్లే గ్రౌండ్ నిర్మిస్తామని తెలిపారు. రాత్రి పూజ యువత మధ్యం సేవిస్తున్న విషయంలో ఇట్టి స్థలంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసి అట్టి కనెక్షన్ పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. క్రికెట్ బాల్ బయటపడకుండా గ్రిల్స్ ఎత్తు పెంచి చుట్టుపక్కల జాలి ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు పోకుండా ఉండాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము నిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజల కోసం పని చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, పి.వి. నర్సింహ్మారావు, కొలిశెట్టి సంజయ్‌కుమార్, గంగం శివశంకర్, మిట్టా రామ్మోహన్, గడ్డం మల్లేష్ గౌడ్, కాలనీ వాసులు జగదీష్‌కుమర్, ప్రవీణ్, అశోక్‌కుమార్, వీరప్ప, కిషోర్‌కుమార్, అనూప్ చక్రవర్తి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ శ్రీ నగర్ కాలనీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా 'మహిళా దినోత్సవ వేడుక'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహిళలే కుటుంబాలకు అలంభన అని న్యూ శ్రీ నగర్ కాలనీ మహిళా సమైక్య అధ్యక్షురాలు సునీత అన్నారు. ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీ నగర్ కాలనీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. మహిళలే కుటుంబాలకు ఆలంభన అని, సామాజిక, ఆర్థిక మరియు అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలన్నారు. గతంలో మహిళలు అనేక అసమానతలను ఎదుర్కొన్న స్థాయి నుండి హక్కులు సాధించుకున్నామని తెలిపారు. ఆ హక్కులను సరైన విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి మహిళ వంటింటికే పరిమితం కాకుండా మహిళాభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని సూచించారు. కుటుంబ, సామాజిక, ఆర్థిక అన్ని వ్యవహారాలలో మహిళలే ఆలంభన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు సునీత రాణి,కార్యదర్శి ధనలక్ష్మి, కోశాధికారి అజమత్, ఆర్ పీ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల భాగస్వామ్యంతోనే దోమల వ్యాప్తిని నియత్రించవచ్చు : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : దోమలు వృద్ధి చెందకుండా లార్వాను నిర్మూలించేందుకు డ్రోన్ ద్వారా ఫైరోసిన్ ఆయిల్ మిశ్రమాన్ని పిచికారి చేయడం జరుగుతుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని పటేల్ చెరువులో డ్రోన్ యంత్రం సహాయంతో చెరువులో దోమల మందును కార్పొరేటర్ ఉప్పలపాటి పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెరువుల్లో లార్వాను నివారించేందుకు ఇదొక చక్కటి మార్గమన్నారు.మన ఇంటితోపాటు చుట్టుపక్కల ఉన్నపరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్ర పర్చుకోవాలని, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకున్నప్పుడే ఎటువంటి రోగాలు దరిచేర వన్నారు. పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏ ఈ రామవత్ చిన్న ,రహీమ్, దశరథ్,రాజేష్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ,చంద్రకళ, చందు, కురువ శ్రీనివాస్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్య సంరక్షణనే దేశ సంరక్షణ డాక్టర్ కమలాకర్




కూకట్ పల్లి మేజర్ న్యూస్, మహిళలు ఆరోగ్యవంత జీవనాన్ని కొనసాగించే విధంగా సంరక్షించినప్పుడే దేశం సురక్షితంగా సంరక్షించబడుతుందని రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాందేవ్ రావు ఆసుపత్రి, శివనంద రెహబిలిటేషన్ సెంటర్ కుముదిని దేవి కాలేజ్ అఫ్ నర్సింగ్ లో పనిచేస్తున్న మహిళలందరిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురుషుల కంటే మహిళలు తామేమి తక్కువ కాదని అని రంగాల్లో ముందుండాలని సూచించారు. రాందేవ్ ఆసుపత్రి లో పనిచేసే స్త్రీ లను సత్కరించుకోవడం అంటే మనల్ని మనం సత్కరించుకోవడం అని భావి%శీ%చాలని అన్నారు. ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ శ్రీ లక్ష్మి కమలాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా పరిశ్రమ వ్యర్థాలు

### పరిశ్రమల యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది : మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : పరిశ్రమల యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి అన్నారు. ఆదివారం బాచుపల్లి పరిసర ప్రాంతాలైన బొల్లారం, కాజీపల్లి, బొంతపల్లి, జిన్నారం, పాసిమైలారం మొదలగు పారిశ్రామిక వాడల నుంచి నిబంధనలకు విరుద్ధంగా శుద్ధి చేయకుండా విషవాయువులను విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాకమాడుతున్న పరిశ్రమలపై మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశ్రామిక వార్డుల నుంచి వెదజల్లుతున్న విషవాయువులను నిలువరించడంలో నిర్లక్ష్య ధోరణితో పూర్తిగా వైపల్యమైనటువంటి పొల్యూషన్ బోర్డ్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి సంబంధిత ఫ్యాక్టరీల పైన చర్యలు తీసుకొవాలని కోరారు. విష కాలుష్యాన్ని వెదజలుతున్న కంపెనీలను ఇక్కడ నుంచి తరలించాలని డిమాండ్ చేసారు. ఈ ర్యాలీలో సుమారు 2000 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పిసిబి అధికారులు వారి వీధి నిర్వహణను సక్రమంగా నిర్వహించని ఎడల వారి ఆఫీసును ముట్టడించి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, సుబ్బారావు, రామారావు, శ్రీ లక్ష్మీ, నందకిషోర్, రవి, వివిధ కాలనీలా సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు కృషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతర



దుండిగల్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం గడ్డపోతారంలో శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర కళ్యాణ మహోత్సవ ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ కట్టమైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంత సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పులిగిల్ల ప్రకాష్ చారి, ఎంపీ అశోక్, మాజీ ఉప సర్పంచ్ పెంటేష్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు నర్సింగ్ రావు, వెంకటేశ్, శంకర్, బాల బాలకృష్ణ, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, నాయకులు గాలి దయాకర్, శ్రీశైలం, రవి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లైవ్ కాన్ఫరెన్స్





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్నగర్ డివిజన్ సూర్యనగర్ కాలనీలోని నారాయణ స్కూల్లో శనివారం ప్రీ-ప్రైమరీ చిన్నారులకు స్టూడెంట్ లైవ్ కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు సృజనాత్మకతను వెలికి తీయవచ్చని, విద్యార్థులు చిన్న వయస్సులోనే ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములై కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏ.బి.ఎం రవీంద్రబాబు, ఇంచార్జ్ చంద్రశేఖర్, ప్రీ.ప్రైమరి కో ఆర్డినేటర్ ప్రియాంక్ వైన్. ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హెచ్.ఎం.ఏ.టి నూతన పాలకమండలి ఎన్నిక ..

- అధ్యక్షులుగా డాక్టర్ కె గోపాలకృష్ణ,
- ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జి దుర్గాప్రసాద్ రావు ఏకగ్రీవ ఎన్నిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెచ్.ఎం.ఎ.టి(హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) భవనం , స్ట్రీట్ నం.1 , హిమాయత్ నగర్ లో ఆదివారం జరిగిన ద్వైవార్షిక సర్వ సభ్య సమావేశం లో నూతన పాలకమండలిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డా. కె.గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి గా డా. జి. దుర్గాప్రసాద్ రావు మరియు కోశాధికారి గా డా.వేణుగోపాల్ గౌరి ని వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా పాలక మండలి సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో డా.ఆనంద్ రావు మెంజి ,డా.మధు వారణాశి , డా. కె.యస్.గుప్త , డా. మాణిక్ ప్రభు , డా రాజశ్రీ షా ఉపాధ్యక్షులుగా , సాంకేతిక సలహాదారుడు గా డా.సి.వి.స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, డా. గౌతమ్ రాళ్ళబండి ఉన్నారు.డా.ఎస్.కె .వశిష్ట్ మరియు డా.జి.ఆర్.మోహన్ లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి రాబోయే రెండేళ్లకు (2025 - 2027) ఎన్నికైన నూతన అభ్యర్థులను ప్రకటించారు.ఎన్నికైన అధ్యక్షుడు డా.గోపాలకృష్ణ మాట్లాడుతూ.. సభ్యులందరి సహకారంతో హెచ్.ఎం.ఎ. టి. కార్యక్రమాలను మరింత విస్తృత పరిచి , హోమియోపతి అభివృద్ధికి మరింత సమర్ధవంతంగా కృషి చేస్తామన్నారు.

## పట్నంలో పాలమురు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని పట్నంలో పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాసన్ఐకేర్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య, రక్త పరిక్షల శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 90 మందికి కంటి పరిక్షలు, రక్త పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు గోపాస్ రవీందర్, శ్రీధర్ పంతులు, కే. వెంకటేష్, గోపాస్ చంద్రశేఖర్, కురమయ్య, శ్రీరామ్, సంతోష్?, సాయి, వాసన్? ఐకేర్? సంస్థ సభ్యులు శివ బాలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ వీర మహిళలను సత్కరించిన ప్రేమకుమార్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగ వీర మహిళలతో వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు , టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక , ప్రత్యేక అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి ,సంపత్ నాయక్, వీర మహిళ శిరీష , హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రికలు హాజరై జనసేన వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వీర మహిళలందరూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ప్రశ్నించాలని సూచించారు. ప్రజలకుఎల్లవేళలు అండగా నిలవాలని , ఆధునిక యుగంలో మహిళలు పురుషునిపై ఆధారపడే అవసరం లేకుండ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి అంశంలోను ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని, పిల్లలను పెంచడంలోను, కుటుంబం నిర్మించడంలో ను , పెద్దల బాగోగులు చూసుకోవడంలోను పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళా శక్తి అసాధారణమైనదని ఆమె ఎక్కడ పని చేసినా ఆ ప్రదేశము భోగభాగ్యాలతో వర్ధిల్లుతుందని తెలిపారు. మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి రాజకీయరంగాలతొ పాటు అన్ని రంగాలలో తగిన అవకాశాలు ఇవ్వాలని మహిళా దినోత్సవ సందర్భంగా భారతదేశ రాష్ట్రల ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి ,ముంతాజ్ , స్వప్న , శిరీష , గాలి అనిత , వెంకట లక్ష్మి , మల్లేశ్వరి ,ద్రాక్షయని, పుష్పలత వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్లాక్ బోర్డు పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్ధుల నృత్య, సంగీత ప్రదర్శనలు
- విద్యార్ధుల ప్రతిభను కొనియాడిన వక్తలు
- తక్కువ పీజులతో అధునాతన సాంకేతిక విద్య
- విద్యార్ధులు విజయం సాధించడమే బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ లక్ష్యం






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఉడాన్ - రైజ్, ఫ్లై, కాంక్వర్ అనే అద్భుతమైన కాన్సెప్ట్తో బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ ఇంజాపూర్ వార్షికోత్సవ ఉత్సవాలు ఘన ంగా నిర్వహించారు. ఈ వార్షిక ఉత్సవాలలో చిన్న పిల్లల నుండి పెద్ద పిల్లలు వారి వారి ప్రతిభను బట్టి నాటకాలు, సంగీతం, నృత్యం, క్రీడా విభాగాలలో ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా విధ్యార్ధుల నృత్యాలు, పాటలు, ఆటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పిల్లల అద్భుతమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించడానికి తగిన శిక్షణను అందించిన స్కూల్ యాజమాన్యాన్ని, ఆధ్యాపక బృందానికి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విధ్యార్ధుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేస్తు ఇలాంటి స్కూల్ తమకు అందుబాటులో ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామనే అభిప్రాయాన్ని సభా వేదిక ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హరిత ధన్రాజ్గౌడ్ మాట్లాడుతూ పిల్లలను ప్రతిభా వంతులుగా తీర్చి దిద్దడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని కొనియాడారు. బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ప్రవళిక – రామ్లాల్ ఐఐటిలో చదువుకొని పెద్ద పెద్ద ఉద్యోగాలను కూడా వదులుకొని విధ్యార్ధులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో, పిల్లలు ప్రతిభా వంతులు కావాలని కళలు కనే తల్లిదండ్రుల ఆశలను సాకారం చేయడం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన అంతర్జాతీయ ప్రో కబడ్డీ రఫరీ వి. శ్రీను నాయక్ మాట్లాడుతూ పిల్లలు చదువులతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నటువంటి పాఠశాల యాజమాన్యం కృషి, సంకల్పం హర్షణీయమని కొనియాడారు. యాజమాన్యం సహకరిస్తే తాము కూడా పిల్లల్లో క్రీడా నైపుణ్యం పెంచడం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహంచడానికి సహకరిస్తామని తెలిపారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మరో ముఖ్య అతిధి బిజెపి నాయకులు పురుషోత్తం మాట్లాడుతూ విధ్యార్ధులకు చదువులతో పాటు నృత్య ప్రదర్శనలు, క్రీడలు, సంగీతంలో ప్రావీణ్యం కల్పించడం సంతోషదాయకమన్నారు. వార్షికోత్సవానికి అతిధులుగా విచ్చేసిన ఎన్. రవికుమార్ ప్రొఫెసర్, సోషల్ వెల్ఫేర్ పాఠశాల – కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హుస్సేన్ మాట్లాడుతూ ఇట్టి ఐఐటి అల్యూమిని యాజమాన్యం ఇక్కడ స్కూల్ నిర్వహించడం అనేది పరిసర ప్రాంతాల వారికి గొప్ప వరముగా భావించాలని తెలిపారు. బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్లు ఎన్. రామ్లాల్, ఎన్ ప్రవళిక మాట్లాడుతూ మా పిల్లలు విద్యా రంగంలో మాత్రమే కాదు సాంస్కృతి, కళ, క్రీడా రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తారని, ఉడాన్ అనే కాన్సెప్ట్ ద్వారా మనం పిల్లలకు కలలు కని, వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ స్థాపన నుంచి నేటి వరకు విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తక్కువ ఫీజులతో అధునాతనమైన విద్యను అందిస్తు బడ్జెట్ స్కూల్గా పేరు గాంచిందని, మా విధ్యార్ధులు విజయం సాధించడమే మా ప్రధాన లక్ష్యం అని వారు పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యానికి సహాయ, సహకారాలు అందిస్తు తోడుగా ఉంటు ముందుకు నడిపిస్తున్నటువంటి కరస్పాండెంట్ నాగమణి వెంకట్ను ఘనంగా సన్మానించిన అనంతరం వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన తల్లిదండ్రులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# వేడుకగా శాంతా వసంతా ట్రస్టు పురస్కారాల ప్రదానో త్సవం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :స్వయంకృషితో ఉన్నత స్థానానికి చేరుకొని సాటి మానవుల శారీరక ఆరోగ్యానికి ఔషధాలను, మానసిక ఆరోగ్యానికి ఉత్తమ సాహిత్యాన్ని అందిస్తున్న డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ఆదర్శప్రాయులని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. ఆదివారం పరిషత్తు లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన శాంతా వసంతా ట్రస్టు పురస్కార ప్రదానోత్సవంలో శివారెడ్డి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు.సాంస్కృతిక వికాసానికి శాంతా వసంతా ట్రస్టు బహుముఖీనమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అభినందించారు.

సంస్కృతాంధ్ర భాషా సాహిత్య రంగాలలో విశేషమైన కృషి అందించిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు మహా మహోపాధ్యాయ డాక్టర్ శలాక రఘునాథ శర్మకు డాక్టర్ వరప్రసాదరెడ్డి ఉత్తమ సాహిత్య వేత్త పురస్కారాన్ని, రచయితగా, అనేక పత్రికల నిర్వహణ ద్వారా యువతకు మార్గ దర్శకులుగా ఉన్న ఎస్వీ సురేష్ కు కోడూరు వెంకటరమణారెడ్డి ఉత్తమ సాహిత్య సేవ పురస్కారాన్ని ప్రదానం చేశారు. లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు

తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ... డాక్టర్ వరప్రసాద్ రెడ్డి తల్లి నుంచి మాధవసేవా దృష్టినీ, సామ్యవాద భావుకుడైన మేనమామ సేతురామిరెడ్డి నుంచి మానవ సేవానురక్తినీ ఉనికి పుచ్చుకొని జీవితమంతా ఆ స్ఫూర్తిని ఆచరిస్తున్నారని ప్రశంసించారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ కులపతి డాక్టర్అనుమాండ్ల భూమయ్య సమగ్ర సాహిత్య శ్రేణిలో కొత్తగా ప్రచురించిన దశ గ్రంథ విమర్శ సంపుటిని వరప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.

ప్రముఖ ప్రవచన కారుడు గంధం బసవ శంకర్రావు ఆ సంపుటిని పరిచయం చేశారు.సినీ విజ్ఞాన విశారద ఎస్.వి.రామారావు సారథ్యంలో గాయకుడు బాల కామేశ్వరరావు సభా కార్యక్రమానికి ముందు ఘంటసాల మధుర గీతాలను, పద్యాలను ఆలపించి ఆకట్టుకున్నారు.

పురస్కార స్వీకర్తలు డాక్టర్ శలాక రఘునాథ శర్మ ,ఎస్వీ సురేష్ స్పందన తెలియజేశారు.శాంతా వసంత ట్రస్టు సభ్యుడు, ప్రముఖ రచయిత ఎంబీఎస్ ప్రసాద్,ప్రస్తుత కార్యదర్శి తొడుపునూరి నవీన్,పెద్ద సంఖ్యలో కళాభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా చింతల రవికుమార్ పుట్టిన రోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీల వాసులు
- మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఆర్య వైశ్య మహా సభ రాజకీయ కమిటి రాష్ట్ర చైర్మన్ చింతల రవికుమార్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీల వాసులు, అభిమానులు చింతల రవికి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరిస్తు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో భాగంగా వనస్థలిపురం ఫేజ్ – 2లో ఉన్న గ్రౌండ్లో అభిమానులు, చింతల రవి మిత్రమండలి సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్రెడ్డి చింతల రవికి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు కేక్ కట్చేయించి మిఠాయిలు తినిపించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకుడు చింతల రవికుమార్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆక్షాంక్షించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో ఎంఎల్ఎన్ గార్డెన్స్ లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మహిళ దినోత్సవ వేడుకలలో ఎంబిసి అభివృద్ధి సంస్థ చైర్మన్ జేరిపేటి జైపాల్, వియాట్రిస్ భారత సి.ఎస్. ఆర్ పరిపాలన సేవల అధిపతి మిషెల్ డొమినిక తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పాల్గొని మహిళలకు శాలువతో సన్మానించి, కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిత్యం రోడ్లు ఉడుస్తూ పారిశుధ్య పనులు చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి వారి కాళ్ళు కడిగి వారిని గౌరవించారు. పారిశుధ్య కార్మికులు డాక్టర్లు, ఉపాధ్యాయులు, పొదుపు సంఘాల సభ్యులు మొదలగు రంగాలలో సేవలందిస్తున్న మహిళలను గౌరవిస్తూ సన్మానించి, మహిళలందరికి బహుమతులు అందజేశారు. అనంతరం పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళల కోసం ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. మహిళ లు వంటింటికె పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఆర్థిక స్వాలంబన పొందాలని, పురుషులతో సమానంగా పోటీ పడలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో అంధుల కళాశాలలో అన్నదానం





సీతాఫలమండి, మేజర్ న్యూస్: అనాథలకు, పేద, మధ్య తరగతి వర్గాలకు దళిత చైతన్య సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా బన్సిలాల్ పేట్‌లోని దేవనార్ అంధుల కళాశాలలో అన్నదానం చేశారు. 200 మంది అంధులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ అంధులకు ఒక పూట అన్నంపెట్టడం చాలా ఆనందంగా ఉందని, తమ సంఘం అనగారిన వర్గాలకు, పేద మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అలాగే పేద ప్రజలు సమస్యలను తెలుసుకుని వారిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, సతీష్ రాజ్, సాయి, వెంకట్, మనోజ్, విశాల్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఆర్ క్రిస్టల్ ఎవెన్యూ విల్లాస్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎ.పి.ఆర్ క్రిస్టల్ ఎవెన్యూ విల్లాస్ లో నివసిస్తున్న 154 విల్లాల మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, బాలికలు డాన్స్‌లు, వివిధ రకాల వేషాధారణలతో సందడి చేశారు. మహిళల సమస్యల పై వక్తలు చేసిన ప్రసంగాలు సభికులను ఆకట్టుకున్నాయి. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేటికి ప్రపంచ వ్యాప్తంగా అణచివేతకు గురువుతున్నారని, మహిళలకు సరైన ఆదరణ లభించడం లేదని, మహిళా సాధికారత రావాలని, విద్యా, ఉద్యోగాలు, చట్ట సభలలో పురుషులతో సమానంగా హక్కులు కల్పించాలని అపుడే సమాజంలో మహిళలకు గుర్తింపు వస్తుందన్నారు. ప్రపంచ మహిళలారా ఏకంకండి - అంతర్జాతీయ మహిళా దినోత్సవం వర్ధిల్లాలి అనే నినాదాలతో మహిళలు పరిసర ప్రాంతాలను హోరెత్తించారు. వేడుకల సందర్భంగా శ్రీ మతి ఇందు వదన వారి మిత్ర బృందం చేసిన నృత్య కార్యక్రమాన్ని సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీ మతి నీరజ, శ్రీ మతి కల్పన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎపిఆర్ క్రిస్టల్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.వి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ యం. అశోక్‌లతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, కాలనీల వాసులు, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- నేటి సమాజానికి స్త్రీ శక్తి ఎంతో అవసరం
- బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్ కె. శ్రీ కాంత్‌రెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం వనస్థలి హిల్స్ కాలనీలోని బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బచ్‌పన్ అకాడమిక్స్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎస్. కల్పవల్లి లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని, తమ ప్రతిభా పాటవాలతో కుటుంబాన్ని కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగిస్తురన్నారు. అతివలు అంటే అబలలు కాదు, అతి వక్తి వంతమైన అస్త్రాలు అని, అలుపెరగని ఆత్మ విశ్వాసంతో నేడు ముందుకు దూసుకు పోతున్నారని, నేటి సమాజానికి స్త్రీ శక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహు మతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గన్ ఫౌండ్రీ లో మహిళా దినోత్సవ వేడుకలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీష్వ ఆధ్వర్యంలో గన్ ఫౌండ్రీ డివిజన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గన్ ఫౌండ్రీ బస్తీలో గల లైబ్రరీ ఆవరణలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అపోలో హాస్పిటల్, డాక్టర్ సౌమ్య( సర్జికల్ ,ఆంకాలజిస్ట్) నారాయణ సేవా సమితి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలక చౌదరి, బిజెపి సీనియర్ లీడర్ అరుణ జ్యోతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీ శక్తికి సమానమైనది ఈ లోకంలో లేదని కొని ఆడారు. స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను, నేరాలను ఈ సందర్భంగా ఖండించారు. ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేసి మహిళా లోకానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల గౌలిగూడ ఫుల్ బాగ్ బస్తీల్లో నిర్వహించిన స్కిల్ ఇండియా డెవలప్మెంట్ , ఉచిత బ్యూటిషన్ ట్రైనింగ్ కోర్స్ లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావ్య, నిత్య, స్వప్న, గీత,రాజలక్ష్మి, రేఖ, పూజ, మౌనిక, లలిత, శోభ,లక్ష్మి , జ్యోతి, త్రిజ, కేశవి, శిరీష, శ్రీలత, మాయ డివిజన్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిశెట్టి రాధిక ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

### స్త్రీలను గౌరవిస్తేనే సమాజం అభివృద్ధిః ఆర్యవైశ్య ఫ్రెండ్స్ ఉమెన్స్ అసోసియేషన్ సభ్యురాలు రెడ్డిశెట్టి రాధిక



జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః స్త్రీలను గౌరవిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఆర్యవైశ్య ఫ్రెండ్స్ ఉమెన్స్ అసోసియేషన్ సభ్యురాలు రెడ్డిశెట్టి రాధికమహేష్‌గుప్త అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని రెడ్డిశెట్టి రాధికమహేష్‌గుప్త ఆధ్వర్యంలో ఆదివారం వెంకటేశ్వర కాలనీలోని తన నివాసంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. మహిళలకు సన్మానం చేసి మొమొంటోలను అందజేశారు. అనంతరం రెడ్డిశెట్టి రాధికమహేష్‌గుప్త మాట్లాడుతూ...మహిళలు లేనిదే సమాజ మనుగడ లేదన్నారు. స్త్రీల పట్ల సభ్య సమాజం గౌరవ మర్యాదలతో పాటు మానవతా దృక్పదం, నైతిక విలువలు సహృదయంతో ఆదరించాలని తెలి పారు. నేటి రోజుల్లో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా అనేక రంగాల్లో రాణి స్తున్నారని, స్వయం ఉపాధితో కుటుంబ ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నారని పేర్కో న్నారు. ఈకార్యక్రమంలో మమత, కె రజిని, సంధ్య, రూప, లావణ్య, పి రజిని, భవాని, రమ్య, రజిత, స్వరూప, రాని, ఉషా, స్వప్న, ఉమా, నాగమణి, నీరజ, మాధవి, భారతి, సువర్ణ, లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గోన్నారు





వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాస్మోస్ క్లినిక్స్ హాస్పిటల్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, డాక్టర్ లయన్ శ్రీ ఘట్టమనేని బాబు రావు తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సుబ్బారావు, నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, శర్మ , వెంకటేశ్వరరావు, రాంచందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ పారిశుద్ధ్య విభాగం, స్కై ఫౌండేషన్ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సన్మానించారు. శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో మల్కాజిగిరి పారిశుద్ధ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 325 మంది కార్మికులకు, 8 మంది ఎస్ ఎఫ్ఏ లకు, సూపర్ వైజర్స్ 4 గురిని సన్మానించి, వారికి ప్రశంస పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి తినిపించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉపవైద్యాధికారిణి డాక్టర్ కే. మంజు ల మాట్లాడుతూ..అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మల్కాజ్గిరి కార్మికుల అందరి సమక్షంలో నిర్వహించు కోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన స్కై ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్కై ఫౌండేషన్ అధ్యక్షులు సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు పావని మాట్లాడుతూ..తమ సేవా సంస్థ ఆధ్వర్యం లో ప్రతి నెల అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని, ఇందులో భాగంగా ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్మికులను సన్మానించుకోవడం చాలా ఆనం దంగా ఉందని తెలిపారు. స్కై ఫౌండేషన్ సంస్థ గత 9 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని చెప్పారు. కరోనా సమయంలో మున్సిపల్ కార్మికులకు ఎవ్వరు కూడా మంచినీళ్లు కూడా ఇవ్వని పరిస్థితులలో మా సంస్థ ద్వారా ప్రతిరోజు భోజనాలు, మంచినీటి వసతిని ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా ఆకలికి అలమటిస్తున్న మూగజీవులకు ఆహారం అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో శాని టరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ లు నరేందర్, అంజయ్య, శేఖరయ్య, అలినవాజ్ గిరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## అరె కటిక హిందూ శ్మశాన వాటిక సోసైటీలో మౌళిక సదుపాయాల కల్పనకు తగిన చొరవ తీసుకోండి సార్....: పి.సురేష్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇమాంపురా-సంజయ్‌నగర్ ఖాళీ స్థలంలో (పురానాపూల్ మూసీ బైపాస్ రోడ్డులో) గత 200 ఏళ్లుగా కొనసాగుతున్న అరె కటిక హిందూ శ్మశాన వాటికలో గత చాలా ఏళ్లుగా ముళ్ళ చెట్లు,పిచ్చి మొక్కలు పేరుకుపోవడం,పగలు పేకాటగాళ్లు తిష్ట వేయడం, చీకటిలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగే అవకాశం ఉన్నందున తమ కులానికి చెందిన శ్మశాన వాటికలో విచ్చలవిడిగా పెరిగిపోయిన ముళ్ళ చెట్లను,పిచ్చి మొక్కలను తొలగించి, శ్మశాన వాటిక ప్రహరీగోడచుట్టూ వీధి దీపాలను అమర్చి,ఓ బోర్‌వెల్‌ను వేసి,శ్మశాన వాటికలో మౌళిక వసతులు కల్పించేందుకు తగిన చొరవ తీసుకోవాలని అరె కటిక హిందూ శ్మశాన వాటిక సోసైటీ అధ్యక్షులు పి. సురేష్‌కుమార్ జి.హెచ్.ఎం.సి. ఖైరతాబాద్ జోనల్ కమీషనర్‌ను కోరారు. అప్పట్లోనే, తమ కులానికి చెందిన శ్మశాన వాటికకోసం నాలుగు,ఐదు ఏకరాల స్థలంలో శ్మశాన వాటిక కొనసాగుతుండేదని, సువిశాలమైన స్థలం చాలా మేరకు కబ్జాలకు గురిఅయి,ప్రస్తుతం 3,475 గజాల స్థలం మాత్రమే మిగిలి ఉందని, ఈ స్థలాన్ని కాపాడుకోడానికోసం తమ సోసైటీవారు అంతాకల్పి శ్మశాన వాటిక చుట్టూ ప్రహారీగోడను నిర్మించి, స్థలాన్ని పరిరక్షించుకున్నామన్నారు. ఇప్పటికే తమ శ్మశాన వాటికలో విచ్చలవిడిగా పెరిగిన ముళ్ళ చెట్లు,పిచ్చిమొక్కలవల్ల,పురాతమైన సమాధులుకూడ కనిపించలేక పోతున్నాయని,ఒకవేళ ఏవరైనా ఆకస్మాత్తుగా చనిపోతేకూడ,శవాన్ని పూడ్చిపెట్టడానికికూడ ఎంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. గత రెండు శతాబ్దాలనుంచి నేటివరకుకూడ తమ కులానికి చెందిన శ్మశాన వాటికలోనే ఏవరైనా చనిపోతే, ఇక్కడే శవాన్ని పూడ్చిపెట్టి,అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని, ఆ సమయంలో శ్మశాన వాటికలో తగిన మౌళిక సదుపాయాలు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నామని ఆయన వాపోయారు. శ్మశాన వాటికలో ముళ్ళచెట్లు,పిచ్చి మొక్కలు ఉండడంవల్ల తాగుబోతులు చెట్ల మధ్యనే మద్యం సేవించి,బాటిళ్ళను అక్కడే పగులగొట్టి వెళ్ళిపోతున్నారని,అంత్యక్రియలకోసం వచ్చిన వారికి మద్యం బాటిళ్ళ గాజు ముక్కలు కాళ్ళకు కుచ్చుకున్న సంఘటనలుకూడ గతంలో ఎన్నో చోటుచేసుకున్నాయన్నారు. తమ శ్మశాన వాటిక స్థలంలో నెలకున్న అన్ని సమస్యలను బల్దియా ఖైరతాబాద్ జోనల్ కమీషనర్‌గారు మానవతాధృక్పథంతో వెంటనే స్పందించి,జోనల్ ఏగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ద్వారా తగిన ఏస్టిమేట్లు వేయించి, మౌళిక సదుపాయాలకల్పనకోసం ప్రత్యేకంగా నిధులు మంజూరుచేసి, శ్మశాన వాటికలో నెలకున్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకుని, సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని ఆయన ప్రత్యేకంగా జోనల్ కమీషనర్‌ను కోరారు.

## నకిలీ డబుల్‌బెడ్ రూమ్ పత్రాలను ఇచ్చి అమాయకులనుంచి డబ్బులను దండుకున్న నలుగురి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమాయకులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇప్పిస్తానంటూ, వారివద్దనుంచి డబ్బులు వసూలుచేసి,వారికి నకిలీ డబుల్‌బెడ్ రూమ్ మంజూరు ధృవీకరణ పత్రాలను అందజేసి,వారిని నిండా మోసగించిన నలుగురిని నగర టాస్క్‌ఫోర్స్,సౌత్ జోన్ టీమ్‌లుకల్సి పట్టుకుని,వారివద్దనుంచి లక్ష రూపాలయ నగదు,నకిలీ రబ్బర్ స్టాంపులు,కలర్ ప్రింటర్, డెల్ ప్యాప్‌టాప్, నకిలీ మంజూరు బెడ్‌రూమ్ పత్రాలు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....ఛత్రీనాకకు చెందిన సోషల్ వర్కర్ ఎం. జ్యోతి (49),పి. సునీల్ సింగ్ (43),సంతోష్‌నగర్‌కు చెందిన జి. రమేష్ (43),చ త్రీనాకకు చెందిన ఎల్. నితీన్‌కుమార్(23)లమధ్య కాస్త పరిచయాలు పెరిగాయి. ఈ పరిచయంవల్ల ప్రధాన నిందితురాలు ఎం. జ్యోతి ఛత్రీనాకలో సోషల్ వర్కర్‌గా పనిచేస్తూ, ప్రజలకు కావల్సిన కుల,నివాస,ఆదాయ,బర్త్ అండ్ డెత్ ధృవీకరణ పత్రాలను అందజేసి,ప్రజల్లో మంచి పేరును సంపాదించుకుంది. ప్రజల మంచితనాన్ని గమనించిన జ్యోతి, ఏకంగా ప్రజలకు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయిస్తానంటూ వారికి కల్లబొల్లి కబుర్లు చెప్పి, ఒక్కోక్కరినుంచి రూ.10వేలనుంచి రూ.20వేలవరకు డబ్బులు వసూలు చేసి,వారికి నకిలీ డబుల్‌బెడ్ రూమ్ మంజూరు ధృవీకరణ పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అమాయక ప్రజలనుంచి వసూలు చేసిన డబ్బులను జ్యోతి,సునీల్ సింగ్‌లు దుర్వినియోగం చేసి,తప్పించుకుని తిరుగుతున్నారని అదనపు డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నలుగురు నిందితులను ఎంతో చాకచక్యంగా పట్టుకుని,స్థానిక పోలీసులకు అప్పగించినట్లు అదనపు కమీషనర్ తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఛత్రీనాక ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్ర ప్రసాద్ వర్మ,ఎస్.ఐ.లు ఎం. మహేష్,కె.నర్సింహులు,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్,జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ.లు ఎన్.నవీన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రశాంతంగా అంబేద్కర్ వర్శిటీ ఎం.బి.ఏ ఎంట్రన్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): డా. బి. ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎం.బి.ఏ /ఎం.బి.ఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్)ఎంట్రన్స్ టెస్ట్ ఆదివారం ప్రశాంతం గా ముగిసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఐ-సెట్ 2024 లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఎం.బి.ఏ/ఎం.బి.ఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్)కోర్సుల్లో అడ్మిషన్స్ పొందొచ్చని పేర్కొన్నారు. త్వరలోనే ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాల విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణను అకాడమిక్ డైరెక్టర్ ప్రో. పుష్పా చక్రపాణి. ప్రొ.ఆనంద్ పవార్, పరీక్షల నియంత్రణ అధికారి డా.భోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్‌ను %ఴఴఴ.ఎతీఖశీబశీఅ-శ్రీఱఅవ .ఱఅ% లేదా వెబ్ సైట్ www.braou.ac.in సంప్రదించొచ్చని సూచించారు.

## మహిళలు అన్నీ రంగాల్లో ప్రతిభ చూపుతున్నారు : సిరికొండ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రపంచం లో అన్నీ రంగాల్లో మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ లోని ఎన్.టి.ఆర్. ఆడిటోరియం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళా స్ఫూర్తి అవార్డు" ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్ని అందరూ గౌరవించుకోవాలని కోరారు. మాజీ సెంట్రల్ మినిస్టర్ డాక్టర్ సముద్రాల వేణు గోపాల చారి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో స్త్రీల పాత్ర పెరుగుతూ వచ్చి, ఈనాడు అన్నీ రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆదర్శ మహిళా పురస్కార గ్రహీతలు డాక్టర్ రాధ కుసుమ, తాళ్లూరి మయూరి, కొత్తూరు శ్రీదేవి, డాక్టర్ పి. విజయలక్ష్మి పండిట్, వీణా సింగ్, పాల జోత్స్న, ఇందునయన లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కళ పత్రిక సంపాదకులు మహ్మద్ రఫీ, వ్యాఖ్యాత మోహన్ గాంధీ, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, రిటైర్డ్ జడ్జి చంద్రయ్య, రిటైర్డ్ జడ్జి నారాయణ, నిర్వాహకులు కొండూరు హరినారాయణ రెడ్డి, కె.మురళీమోహన్ రాజు, భోగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఆదివారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసు లు పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని, ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేయా లని, శానిటేషన్ క్లీనింగ్ తదితర సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడు తూ...కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్ని తప్పకుండా పరిష్కరి స్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటే షన్ ఫీల్డ్ ఇంచార్జ్ మనీషా, కాంగ్రెస్ నాయకు లు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, కిషోర్, రాము, కాలనీవాసులు కృష్ణ, దేవదానం, పాండు, భాస్కర్, బాలచం దర్, బాలాచారి, శ్యాంసుందర్, గౌస్, సత్తిరెడ్డి, సుబ్బారావు, కృష్ణ, చారి, వెంకటేష్ తదితరు లు పాల్గొన్నారు

# విద్యా రంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలి



- విద్యారంగ అభివృద్ధితోనే ఫాసిజాన్ని నిరోధించగలం.
- సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ.
- ఐక్య ఉద్యమాలతో విద్యారంగాన్ని కాపాడుకుందాం.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అఖిల భారత విద్యార్ధి సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయె బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఆదివారం హిమాయత్ నగర్, రాజ్ బహదూర్ హాల్ యందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్య అథితిగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ. లక్ష్మీనారాయణ హాజరయ్యారు, వారితో పాటు వివిధ విద్యార్ధి సంఘాల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం ముందుకు వెళ్ళాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ, విద్యారంగంలో చివరి స్థానంలో వుందని తెలిపారు. ప్రజా పాలకులమని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయోద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేసి,మౌళిక సౌకర్యాలు పెంపొందించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రానున్న బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కెటాయించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి మాట్లాడుతూ... తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. ఎస్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించి, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. పాలక ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను సరిచేయకుండా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారు. పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక విద్యారంగ సమస్యలు ఉన్నవి, సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. పి డి ఎస్ యు (జార్జిరెడ్డి) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి విజయ్ కన్నా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నదని ఎద్దేవ చేసారు. సమావేశంలో ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోతే, అన్ని వర్గాల వారిని సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గ్యార నరేష్, రఘురామ్ , రెహమాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, ఎస్ టి యు నాయకులు శంకర్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, ఎండీ అన్వర్, రాష్ట్ర నాయకులు హరీష్, అరుణ్, శ్రావణి , వెంకటేష్, అశ్విన్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయోలా మోడల్ స్కూల్ వార్షికోత్సవం





హయత్ నగర్, మేజర్ న్యూస్: పెద్ద అంబర్పేట్ మున్సిపాలి టీ పుండ్లూర్ పరిధిలోని లయోలా మోడల్ స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి చీఫ్ గెస్ట్ గా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలిగితీయడానికి, వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి లైవ్లో మోడల్ స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయం అని ప్రశంసించారు. కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్ మాట్లాడుతూ 35 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. అనంతరం చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, తారుమతిపేట్ పేట బ్రాంచ్ ప్రిన్సిపాల్ ప్రహర్ష గౌడ్, హెడ్మాస్టర్ శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొని, వార్షిక ప్రగతిని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా, విద్యార్థులకు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాదు శ్రీనివాస్, జోర్కా జగన్ ముదిరాజ్, నక్క రాజేష్ గౌడ్ పూర్వ విద్యార్థులు, స్థానిక కౌన్సిలర్లు నాయకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి మధురానగర్ లో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ సూచించారు. ప్రజలకు సేవచేయడంలో, సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని, శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో ఉచిత కంటి పరీక్షలు, వైద్యం, మందుల పంపిణీ నిర్వహించారు. ఈ క్యాంప్కు ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ క్యాంపును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు.రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని, అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ గౌడ్, యాదగిరి, శశాంక్ రావు, వెంకటేష్ గౌడ్, నర్సింగ్ రావు, మూర్తుజా, గోపాల్, సంగమేష్, నర్సింహ, దేవేందర్, కిరణ్, శివ, లడ్డు, సాయినాథ్, నవీన్, దిలీప్, చిన్న, సాయి, గిరి, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## టెంట్హౌస్ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం



అల్లాపూర్, మేజర్న్యూస్ :కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్ నగర్లో ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ చేతుల మీదుగా నసీబ్ టెంట్హౌస్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీబ్ టెంట్హౌస్ యజమాని షఫీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, ఇలియాస్, అధిక సంఖ్యలోబస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద, చిత్తరమ్మ గుడి వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో 4వ స్టోర్ ను ప్రారంభించిన బే విండో






కొంపల్లి మేజర్ న్యూస్ : డిజైన్ ఆధారిత లగ్జరీ ఫర్నిచర్ బ్రాండ్ అయినా బే విండో నాలుగోవ స్టోరీ ను ఆదివారం హైదరాబాద్లోనే కొంపల్లిలో గ్రాండ్ గా ఓపెనింగ్ చేశారు. కొంపల్లి స్టోర్ ప్రారంభాన్ని పురస్కరించుకొని బే వినియోగదారులు విండో ఎంచుకున్న ఫర్నిచర్ పై 50 శాతం వరకు తగ్గిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్స్ స్టోర్ లో అలాగే ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, మియాపూర్ లో విజయవంతమైన స్టోర్లతో బే విండో త్వరలో నార్సింగ్ లో కూడా స్టోర్ ను ప్రారంభించిన ఉన్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## అలరించిన నృత్య ప్రదర్శనలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పా రామంలో వారాంతపు సాంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా ఆది వారం హంపీ థియేటర్ లో ఒడిసి, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన ప్రముఖ ఒడిసి గురువు డాక్టర్ మనసి పాండ్య రఘునందన్ తన శిష్యురాలు సంహితతో కలిసి ఒడిసి నృత్య ప్రదర్శనలో పంచదేవి కృతి, పల్లవి, బాటు, దుర్గ,మోక్షం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. వైదేహి సుభాష్ శిష్యబృందం భరతనాట్య ప్రదర్శనలో సకలగణాధిప, పుష్పాంజలి, నటేశకుతం, పిబరే రామ రసం, కీర్తన, తిల్లాన అంశాలను మనస్విని, మోక్షిత, మీనాక్షి, పావిక, నిహారిక, ఆవిజ్ఞ , హరిణి కార్తీక తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

# మారుతీ నగర్‌లో పవర్ బోర్ పనులు ప్రారంభం

**నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు : కార్పొరేటర్ శ్రవణ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటున్నట్లు కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ తెలిపారు. డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ శివాజీ పార్క్ లో 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించను న్న పవర్ బోర్ పనులను ఆయన ప్రారం భిం చారు. అదే విధంగా మారుతీనగర్ కమ్యూ నిటీ హాల్ ఆవరణలో పాడైపోయిన బోరును రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ శ్రవణ్ మాట్లాడుతూ...శివాజీ పార్క్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటానని అయితే స్థానికులు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘ సభ్యులు పంజాల హరినాథ్ గౌడ్, ఆనంద్, అనిల్, జై కృష్ణ, శంకర్, బాలకృష్ణ, మహేంద ర్, కోటి,సాయి,రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి పరిశోధకులు డా. పబ్బతి శ్రీకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలి

**▶▶ తెలంగాణ, ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్, బక్కిని వెంకటయ్య,**

**▶▶ సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణస్వరూప్.**

సైఫాబాద్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ, జెనెటిక్స్ విభాగంలో డాక్టరేట్ పొందిన, పబ్బతి శ్రీకృష్ణను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య,దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీంకోర్టు న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్. సైఫాబాద్ లోని ఏజీ ఆఫీస్ ఎదురుగా ఉన్న శాంతి చక్ర అపార్ట్మెంట్ లోని, డాక్టర్ అంబేద్కర్ రిసోర్స్ సెంటర్లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో వారు అతిథులుగా పాల్గొన్నారు. ఈ.సందర్భంగా సాలువాలతో డా.పబ్బతిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం లోని పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని, యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను వారు అభినందిం చారు. జెనెటిక్ రీసెర్చ్ స్కాలర్లు చాలా తక్కువ మంది డాక్టరేట్ పూర్తి చేస్తారని, అందులో పద్ధతి శ్రీకృష్ణ అగ్రగన్యు డని తెలియజేశారు. వీరు చేసిన పరిశోధనా ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు డాక్టర్ పొందిన పరిశోధనలకు ప్రోత్సహించాలని, వీరికి ఆర్థిక నిధులు సమకూర్చాలని, యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ కేవలం తన వ్యక్తిగత చదువు మీద దృష్టి పెట్టకుండా, సమస్త సమాజం యొక్క జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కోసం. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళితుల ఐక్యత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం వెలుగులో, స్వర్గీయ పివి రావు పోరాట స్ఫూర్తితో ప్రజలకు సేవా దృక్పథంతో, ప్రస్తుతం పనిచేయడం అభినంద నీయమన్నారు. ఇలాంటి మేధావుని శ్రీ పబ్బతి శ్రీకృష్ణ, తల్లి ఉషమ్మ సమాజానికి మంచి సోషల్ రీసెర్చ్ పరిశోధకుడ్ని అందించారని కొనియాడారు. కేవలం యూనివర్సిటీలో డాక్టర్ పట్టాలు పొందినంత మాత్రాన ఉపయోగ ఉండదని వాటి ఫలాలు సమాజానికి ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం పరిశోధన ఫలాలు అందినప్పుడే సార్ధ కత ఉంటుందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ ఆలోచనలు పరిశోధనలు ప్రస్తుత ఆధునిక సమాజానికి చాలా అవసరం అన్నారు. డాక్టర్ అంబేద్కర్ చూపించిన జ్ఞాన మార్గంలో సమతా సమాజ స్థాపన కోసం ఆయన స్ఫూర్తితో జీవన. పోరాటంలో మరింత పరిశోధన విజ్ఞానం సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థి యువత అంతా పబ్బతి శ్రీ కృష్ణను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటపతి. తెలంగాణ నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు సీనియర్ జర్నలిస్టు ఉపేంద్ర,ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ నాయకులు నాగర్ కర్నూలు పాలమూరు జిల్లాలకు చెందిన పలువురు కళాకారులు ఓయూకి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు. మాల మాదిగ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పబ్బతి శ్రీకృష్ణ సమాజానికి ఆదర్శం : తెలంగాణా రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ .చైర్మన్ బక్కిని వెంకటయ్య.




సైఫాబాద్ / మేజర్ న్యూస్: పబ్బతి శ్రీకృష్ణ సమాజ అభ్యున్నతికి చేస్తున్న సేవలు వేల కట్టలేనివని, తెలంగాణ, ఎస్సి, ఎస్టీ, కమిషన్ చైర్మన్, బక్కిని వెంకటయ్య కొనియాడారు. జెనెటిక్స్ విభాగంలో, ఓ.యూ నుండి, డాక్టరేట్ %ూఎణ% సాధించిన పబ్బతి శ్రీకృష్ణను హైదరాబాద్ లోని శాంతి చక్ర అపార్ట్మెంట్ డాక్టర్ అంబేద్కర్ రిసార్స్ కేంద్రం లో ఆయన సన్మానించిన అనంతరం మాట్లాడుతూ, సమాజం లోని సమస్యలపై పోరాటం చేస్తూ జనటిక్ విభాగం లో గుండె నెప్పి లాంటి గొప్ప అంశాలపైన పీహెచ్డీ చేయడం చాలా అద్భుతం అని అయన పేర్కొన్నారు. శ్రీకృష్ణ అంబేద్కర్ వాదాన్ని ఒక వైపు బతికిస్తూ సైన్స్ లో ఇలాంటి పరిశోధన చేయడం సమాజానికి ముక్యంగా దళిత బహుజన యువతకు ఆదర్శం అని వెంకటయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో
దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్,ప్రొపెసర్ వెంకటదాసు, రిటైర్ ప్రొఫెసర్ వెంకటరాజ్యం, సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణా అధ్యక్షులు దాసరి లక్ష్మణ్, తార అధ్యక్షులు డాక్టర్ దాసరి రంగా, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ను సాలువాలతో, పూల మాల లతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం నుంచి పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను వారు అభినందించారు. జెనెటిక్ సోఫారంలో దళితభట్లను చెందిన రీసెర్చ్ స్కాలర్లు చాలా తక్కువ మంది డాక్టరేట్ పూర్తి చేస్తారని అందులో పద్ధతి శ్రీకృష్ణ అగ్రగన్యు డని తెలియజేశారు. వీరి చేసిన పరిశోధన ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు డాక్టర్ పొందిన పరిశోధనలకు ప్రోత్సహించాలని వీరికి ఆర్థిక నిధులు సమకూర్చాలని యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ కేవలం తన వ్యక్తిగత చదువు మీద దృష్టి పెట్టకుండా సమస్త సమాజం యొక్క జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కోసం. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళితుల ఐక్యత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానం వెలుగులో స్వర్గీయ పివి రావు గారి పోరాట స్ఫూర్తితో ప్రజలకు సేవా దృక్పథంతో ప్రస్తుతం పనిచేయడం అభినందనీయమన్నారు . ఇలాంటి మేధావుని శ్రీ పబ్బతి శ్రీకృష్ణ గారి తల్లి ఉషమ్మ గారు సమాజానికి మంచి సోషల్ రీసెర్చ్ పరిశోధకుడ్ని అందించారని కొనియాడారు. కేవలం యూనివర్సిటీలో డాక్టర్ పట్టాలు పొందినంత మాత్రాన ఉపయోగ ఉండదని వాటి ఫలాలు సమాజానికి ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం పరిశోధన ఫలాలు అందినప్పుడే సార్ధ కత ఉంటుందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ ఆలోచనలు పరిశోధనలు ప్రస్తుత ఆధునిక సమాజానికి చాలా అవసరం అన్నారు డాక్టర్ అంబేద్కర్ చూపించిన జ్ఞాన మార్గంలో సమతా సమాజ స్థాపన కోసం ఆయన స్ఫూర్తితో జీవన. పోరాటంలో మరింత పరిశోధన విజ్ఞానం సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థి యువత అంతా పబ్బతి శ్రీ కృష్ణను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్ . తెలంగాణ నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్ గారు ఆర్గనైజర్ మాలమహానాడు సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సంకి ప్రసాద్ నాయకులు నాగర్ కర్నూలు పాలమూరు జిల్లాలకు చెందిన పలువురు కళాకారులు ఓయూకి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు. మాల మాదిగ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నలుగురు మహిళా ఇన్‌స్పెక్టర్లను ఎస్.హెచ్.ఓ.లుగా బదిలీ చే సిన నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ నలుగురు మహిళా ఇన్‌స్పెక్టర్లకు వివిధ పోలీస్ స్టేషన్లకు ఎస్.హెచ్.ఓ.గా బదిలీచేసి,అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తారు. ఇన్‌స్పెక్టర్ జ్యోత్సనా తల్లోజును కాచిగూడ పి.ఎస్. ఎస్.హెచ్.ఓ.గా,ఇన్‌స్పెక్టర్ దోమాట దిబోరాను సెంట్రల్ జోన్ ఎస్.హెచ్.ఓ. డబ్ల్యు.పి.ఎస్.కు,చిట్టి బుర్రను సెక్రెటరియేట్ లేక్ పి.ఎస్.కు ఎస్.హెచ్.ఓ.గా,ఇన్‌స్పెక్టర్ పి. వెంకట లక్ష్మిని,నాంపల్లి ట్రాఫిక్ పి.ఎస్. ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. అదేవిధంగా కాచిగూడ పి.ఎస్. ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. చంద్రకుమార్‌ను,మెయిన్ పి.సి.ఆర్.కు,సెక్రెటరియేట్ (లేక్) పి.ఎస్. ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. సత్యనారాయణను నల్లకుంట ట్రాఫిక్ ఎస్.హెచ్.ఓ.గా బదిలీ చేశారు.

## సైక్లింగ్ తో ఆరోగ్య సమస్యలు దూరం : ప్రొ. ఘంటా చక్రపాణి

**స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్సిటీలో "ఫిట్ ఇండియా" - "పింక్ సైక్లోథాన్" ర్యాలీ**






హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి):మహిళలు క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే శారీరకంగా ధృడంగా ఉండడమే కాకుండా ఆరోగ్యకరంగా ఉంటారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు - క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఫిట్ ఇండియా"లో "మహిళల క్రీడా వారోత్సవాల్లో" భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "పింక్ సైక్లోథాన్" (సైకిల్ ర్యాలీ) ఆదివారం క్యాంపస్ లో నిర్వహించారు.
విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ప్రత్యేకంగా సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ సైన్స్ బ్లాక్ మీదగా అకాడమిక్ భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం, రోడ్ నెంబర్ 45 లోని ప్రధాన గేటు వరకు వెళ్ళి, తిరిగి పరిపాలనా భవనం వరకు ర్యాలీ జరిగింది. వందకు పైగా విద్యార్థినులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న అందరికీ ప్రత్యేక సర్టిఫికెట్స్ అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి, యూజీసీ %-% డెబ్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే,విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద,డా. ఎన్.రజనీ, డా. కె.శ్రీదేవి ఇతర మహిళా ఉద్యోగులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

# రాందేవ్ రావు అస్పత్రి లో జర్నలిస్ట్ లకు మెగా వైద్య శిబిరం

- జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య రక్షణ అభినందనీయం
- కితబు నిచ్చిన ఎమ్మెల్యే లు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు
- జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజె అధ్యక్షులు విరహత్ అలీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో విలేకరులకు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బీజేపీ కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ లు వివిధ విభాగాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఉరుకులు పరుగులతో ఉండే జర్నలిస్టులు, వారి కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోని వైద్య పరీక్షలు చేయించడం అభినందనీయమని అన్నారు. రాందేవ్ రావు అస్పత్రి నిర్వాహకులు చేపట్టిన కార్యక్రమం ఎంతో స్పూర్తిదాయకమన్నారు. జర్నలిస్టులు సమాజ భద్రత కోసమే పనిచేస్తే విలేకరుల ఆరోగ్యాల కోసమే రాందేవ్ రావు అస్పత్రి విలేకరుల కోసం పాటుపడుతుందన్నారు. క్యాంపు లో జరుగుతున్న పరీక్షల గురించి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు లు వివరించారు. ఈ సందర్బంగా వివిధ రక్త పరీక్షలు, కిడ్నీ, గుండె, లివర్, షుగర్, ఎముకల పరీక్షలతో పాటు డైబెటిక్ నీరోపతీ, ఫుట్ హెల్త్ కేర్ పొడియటరీ, ఎముకల సాంద్రత, కళ్ల, డెంటల్ పరీక్షలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సుమారు 300 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావ్ పరిశీలించారు. ఈ క్యాంపు లో విక్రందేవ్ రావు , మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు పర్యవేక్షణ చేశారు. శిభిరాన్ని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ క్యాంపు ని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమం లో టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, జర్నలిస్ట్ లు నవీన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, నాగరాజు, రాహుల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు





అల్లాపూర్, మేజర్న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని మేడ్చల్జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ అన్నారు. ఆదివారం సఫ్దార్నగర్లో షఫీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్విందులో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, ఎర్రగడ్డ షరీఫ్భాయ్, రహీమ్భాయ్, రఫీక్, సలీమ్, భరకత్, విఠల్రెడ్డి, బీజేపీ ఆమ్రేష్రాజు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందిస్తూ.. ప్రభుత్వానికి పేరు తేవాలి

- భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి
- రెవెన్యూ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో మంత్రిని కలిసిన సంఘాల నేతలు





హైదరాబాద్,మేజర్ న్యూస్ : రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే భూ భారతిని త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.

రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పని చేసేందుకు కొత్తగా 10,954 జీపీఓ, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు కలువడం జరిగింది.తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షుడు రాంబాబు, కృష్ణ చైతన్య, పూర్వ వీఆర్వో, వీఆర్ఏ సంఘాల నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ సంఘాల నేతలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్టుగా చెప్పారు. ఉద్యోగుల వేతనాలను నెల మొదటి వారంలోనే ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ శాఖలను బలోపేతం కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కొత్తగా పోస్టుల మంజూరు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం కూడా లభించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు,
రాష్ట్ర ఉపాధ్యక్షులు %ూ.ా%.రాఘవేందర్, పూర్వ వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# 118వ జ్ఞానమాల



హయత్ నగర్, మేజర్ న్యూస్: నమాల కార్య క్రమంలో భాగంగా అన్మగల్ హయత్ నగర్ పాత జాతీయ రహ దారిపై ఉన్న రాజ్యాంగ నిర్మాత బా బా సా ెహ బ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం పూలమాల నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఆదివారం 118వ జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో విగ్రహ దాత బోడ నరసింహ, ప్రధాన కార్యదర్శి జాయ ఈశ్వర్, శివశక్తి కాలనీ ప్రెసిడెంట్ ఎర్ర శ్రీకాంత్ కుర్మా , గంగని కిషన్, జెనిగెశంకర్, వస్పరి బలరాం, జెనిగె నర్సింగ్ , గుడేటి రవి , చెరుకూరి చైతన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని జయించేందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుంది : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : మానసిక ఒత్తిడిని జయించేందుకు యోగ ఎంతగానో ఉపయో గపడు తుందని, యోగాతో పాటు మంచి ఆహార నియమాలు పాటిస్తే మానసిక ఒత్తిడి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని అల్వాల్ హిల్స్ వద్ద శివశక్తి ధ్యానయోగ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోల్ ఫ్యూయల్ యోగ మెడిటేషన్ సెంటర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధ్యాన శక్తి ద్వారానే మానసిక ఒత్తిడిని జయించడంతోపాటు మనలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, యోగా గురువు మల్లేష్, యోగా జడ్జి పూర్ణ, ఇంటర్నేషనల్ యోగ మాస్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
అల్వాల్, ఉప్పల్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# సమాజంలో మార్పుకు మార్గదర్శకులు మహిళలే : కాంగ్రెస్ నేత మోహన రాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమాజంలో మంచి మార్పునకు మార్గదర్శకులు మహిళ లేనని కాంగ్రెస్ సీనియర్ నేత మోహన రాజు అన్నారు. మైనంపల్లి ఫర్ మల్కాజిగిరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం గౌతం నగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన రాజు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా ఆయన పలువురు మహిళలను శాలువా లతో ఘనంగా సన్మానించి,వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రాజు మాట్లాడుతూ.. సమాజంలో మార్పునకు మార్గదర్శకులు గా ఎందరో మహిళలు నిలిచారని వారిని స్మరిం చుకోవటం, వారిని స్ఫూర్తివంతంగా తీసుకు ని సమాజంలో ముందడుగు వేస్తున్న మహిళలకు ప్రోత్సహకరంగా వారిని సన్మానించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. వివిధ రంగాల్లో స్వశక్తితో ఎదిగిన మహిళల అంకిత భావం, ధైర్యం, పట్టుదల నేటి తరం మహిళలకు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన తెలిపారు. నేడు సామాజిక, రాజకీయ అన్ని రంగాల్లో మహిళ లు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, ఆరోగ్య, శాస్త్ర, సాంకేతిక రంగాలలో మహిళలు ఘన విజయాలు సాధిస్తున్నారని వారిని ప్రొత్స హిస్తే మరిన్ని అద్భుత విజయాలు సాధించ గలరన్నారు. వివిధ రంగాల్లో నేడు మహిళ లు నాయకత్వ పాత్రను పోషిస్తూ తమదైన చెరగని ముద్ర వేస్తున్నారని తెలిపారు. ఇలాం టి తరుణంలోనే తమ వంతుగా మల్కాజిగిరి లోని వివిధ ప్రాంతాల్లో మహిళల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలను చేపట్టబోతున్నామని వెల్లడించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు మోహన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన మొద్దు రేణుక, ప్రధాన కార్యదర్శి మరాఠీ భవానీ, ఉపాధ్యక్షురాలు తెగుళ్ల ఇందిర, మణెమ్మ, కార్యదర్శి మొద్దు లలిత, కోశాధి కారి మాధవిలతో పాటుగా ఆశా వర్కర్లు మీనా, బాలమణి, నమృత, ప్రతీప, సరిత, హేమలత, అనురాధ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కులు శ్రీనివా సన్, దాస్, రాజు, మణి, చక్రవర్తి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో చండీహవనం, ధ్వజ స్థంభ ఆరాధన

## నేడు ధ్వజ స్థంభ ప్రతిష్టాపన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేజ్ -2 శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం లో జరుగుతున్న ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 8 గంటలకు యాగశాలలో ఆరాధన, చండీహవనం, ధ్వజ స్థంభ ఆరాధన, దాన్యాది వాసం, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరన కార్యక్రమాలు జరిగాయి. సోమవారం ఉదయం 7 గంటలకు ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలనికోరారు. ఈ కార్యక్రమంలో ధ్వజ స్థంభ దాతలు భవాని ప్రమోద్కుమార్ అనిత, భవాని రాజశేఖర్ విజయ, కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనంద్రాజ్, ఆలయ కమిటి అధ్యక్షులు ఎస్. రాములు, కాలనీ ప్రధాన కార్యదర్శి కె. సతీష్కుమర్, ఆలయ ప్రధాన కార్యదర్శి యం. శ్రీనివాస్రావు, కాలనీ కోశాధికారి నగేష్, ఆలయ కోశాధికారి వెంకటేష్, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# పిల్లల్లో కిడ్నీ, యూరాలజీ సమస్యలపై సుదీర్ఘ చర్చ

**- కిమ్స్ ఆస్పత్రిలో పీడియాట్రిక్ నెఫ్రాలజీపై సీఎంఈ - తెలంగాణ, ఏపీ, కర్ణాటకల నుంచి 250 మంది వైద్యుల హాజరు**







హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: చిన్న పిల్లల్లో వచ్చే నెఫ్రాలజీ, యూరాలజీ సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, ఏమాత్రం లక్షణాలు కనిపించినా తల్లిదండ్రులు వెంటనే అప్రమత్తమై వైద్యులకు చూపిస్తే వాటిని చాలావరకు నయం చేయొచ్చని వైద్య నిపుణులు తెలిపారు. ఐదేళ్లు దాటినా కూడా పక్కతడిపే అలవాటు చాలామంది పిల్లల కు ఉంటుందని, దాని గురించి బయటకు చెప్పడానికి సిగ్గుపడి చెప్పకపోవడం వల్ల ఆ సమస్య పెద్దయినా కూడా అలాగే ఉంటుందని.. అలాంటి సమస్యల పరిష్కారానికి కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం బెడ్ వెట్టింగ్ క్లినిక్ పనిచేస్తుందని చెప్పారు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ డా. మౌనిక మోటమర్రి ఆధ్వర్యంలో..ఆదివారం నెఫ్రో-యూరో సమిట్ 2025 పేరుతో కంటిన్యువ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు కర్ణాటక నుంచి కూడా పెద్ద సంఖ్యలో పీడియాట్రిక్ నెఫ్రాలజీ,యూరాలజీ విభాగాల వైద్యులు దీనికి హాజరయ్యారు. దాదాపు 250 మంది వరకు ఇందులో పాల్గొన్నారు. ప్రధానంగా చిన్న పిల్లలకు కూడా కిడ్నీలలో రాళ్లు ఏర్పడతాయని, వాళ్లు నొప్పి అని చెప్పినప్పుడు, మూత్రంలో రక్తం చారికలు కనిపించినప్పుడు తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే యూరాలజిస్టులకు చూపించాలని.. అలా వదిలేస్తే కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యనిపుణులు చెప్పారు. పిల్లల్లో కొందరికి మూత్రం ఎర్రగా వస్తుందని, దానికి కారణాలేంటో కొన్ని పరీక్షల ద్వారా తెలుస్తుందని వివరించారు. పిల్లల శరీర బరువులో ఒక కేజీకి 2 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువగా ప్రోటీన్ ఉంటే కూడా జాగ్రత్త పడాలని, పిల్లల వైద్యులు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాలని చెప్పారు. కొందరికి చిన్నతనంలోనే హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) ఉంటుందని, దాన్ని పట్టించుకోకపోతే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంటుందని తెలిపారు .కొందరు పిల్లల్లో మూత్రనాళాలు చిన్నగా ఉండడం వల్ల సమస్య తలెత్తుతుందని, దానికి శస్త్రచికిత్స ద్వారా మంచి పరిష్కారం లభిస్తుందని అన్నారు.

బెడ్ వెట్టింగ్ క్లినిక్ ప్రారంభం:ఐదు సంవత్సరాల వయసు దాటిన కూడా పక్క తడిపే అలవాటు ఉంటుందని ఈ సందర్భంగా వైద్య నిపుణులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమస్య గురించి చాలామంది బయటకు చెప్పుకోలేరని, కానీ అలా వదిలేయడం వల్ల కొంతమంది ఏకంగా పెళ్లి అయ్యే వయసులో కూడా వస్తారని అన్నారు.కొందరు దీనికి ఆయుర్వేదం, హోమియోపతి చికిత్సలు ప్రయత్నిస్తారని, కానీ..సరైన పరిష్కారం మాత్రం దీనికి తమ బెడ్ వెట్టింగ్ క్లినిక్లో దొరుకుతుందని సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించిన డాక్టర్ మౌనిక మోటమర్రి తెలిపారు. సీఎంఈ సందర్భంగానే కిమ్స్ సికింద్రాబాద్, కొండాపూర్ ఆస్పత్రులలో ప్రతి మంగళవారం బెడ్ వెట్టింగ్ క్లినిక్ నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమం లో డాక్టర్ బాబు ఎస్. మదార్కర్, డాక్టర్ యోగ నాగేందర్,డాక్టర్ పరాగ్ డెకాటే,డాక్టర్ అపర్ణ సి. డాక్టర్ వి.ఎస్ రెడ్డి,డాక్టర్ నితిన్ చావ్లా పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి

## 17వ వార్షికోత్సవ మహోత్సవాలు



అల్లాపూర్, మేజర్న్యూస్ : స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీక్రోధి నామ సంవత్సర ఫాల్గుణ మాస శుక్లపక్ష ఏకాదశి అనగా మార్చి 10వ తేదీ సోమవారం నుండి హరిహరపుత్రుడు కలియుగ పరదుడైన శ్రీ అయ్యప్పస్వామి ప్రతిష్టాపన దేవాలయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్గౌడ్ అన్నారు. ఉదయం 4గంటల నుండి సుప్రభాత సేవ, 5గంటలకు శ్రీ లక్ష్మీగణపతి హోమం, 9గంటలకు 108 కలశాలతో స్వరాభిషేకం, మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమము, సాయంత్రం 6గంటలకు దీపారాధన, సాయంత్రం 6.30 గంటలకు దివ్యపదునెట్టాంబడి పూజ మహోత్సవం, రాత్రి 9గంటలకు పడి ప్రజ్వలన, నీరాజనం, అనంతరం ఆల్పాహారం జరుగుర. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మత గోత్రనామాలతో అయ్యప్ప స్వామివారికి జరుగు వివిధ సేవలలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొందాలని కోరుతున్నట్లు లక్ష్మన్గౌడ్ తెలిపారు.

# జనప్రియలో ఘనంగా శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## ఆట, పాటలతో సందడి చేసిన మహిళలు

## ఆకట్టుకున్న డాన్స్లు, పాటలు, దాండియా నృత్యం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధి జె.పి హోమ్స్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర గల ఓపెన్ గ్రౌండ్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవేడుకలను పురస్కరించుకొని క్విజ్, డాన్సలు, కవితలు, లక్కీడిప్, సాంస్కృతిక కార్యక్రమాలు, మెహంది, స్టాల్స్ (ఫుడ్ కోర్ట్, జ్యువెల్లరి ) కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా మహిళలు డాన్సలు, నృత్యాలు, ఆట, పాటలు, క్యాట్ వాక్, దాండియా నృత్యాలతో సందడి చేశారు. మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పి.వి.నర్సింహ్మారావు, నాయకులు వేములయ్యగౌడ్, శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు జ్యోతిసాయితో పాటు మహిళలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన ద్వారా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో ముందుంటున్నారని, రాజకీయ రంగంలో కూడా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా మండలి అధ్యక్షురాలు జ్యోతి సాయి మాట్లాడుతూ మహిళ ల్లో సామాజిక చైతన్యం రావాలనే సంక ల్పంతో శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతుందన్నారు. కాలనీలలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు సంప్రదాయ పండుగలు, జాతీయ పండుగలను అందరం కలిసి కట్టుగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. వేసవి కలాంలో చలివేంద్రాలు నిర్వహిస్తు పాదచారుల దాహార్తిని తీర్చుతున్నామని గుర్తు చేశారు. వేడుకలలో భాగంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతి సాయి, ఉపాధ్యక్షులు కె. రమ, పి. రాజేశ్వరి, జనరల్ సెక్రటరీ డి. పద్మావతి, జాయింట్ సెక్రటరీలు యం. మమత, పి. విజయలక్ష్మి, ట్రెజరర్స్ యం. పద్మావతి, కె. విజయకుమారి, స్పోర్ట్స్ సెక్రటరీస్ పి. జయలక్ష్మి, సత్యవతి, కల్చరల్ సెక్రటరీలు పి. రమ, జి. వసుందర, సిహెచ్. పద్మ, సభ్యులు దేవకి, భాగ్యలక్ష్మి, శశికల, మంగళ, సావిత్రి, గోదాదేవి పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభను విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ కుమార్.**

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :మంగళవారం జరుగనున్న టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి , కార్యదర్శి తాటిపర్తి ప్రవీణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. శంకర్ పల్లి మండలం పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో ఈ నెల 11న మంగళవారం నిర్వహిస్తున్న జిల్లా ఈ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి ,మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాజీద్ , సత్యనారాయణ, నగునూరి శేఖర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ, కార్యదర్శి రాం నారాయణలతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని వారు చెప్పారు. జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానించనున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు హాజరు కావాలని వారు కోరారు.